.... నిపుణ పేజీల్లో ....
- దేశంలో మొదటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏది?
- దేశంలో పురాతన ఇంజిన్‌తో నడుస్తున్న రైలు?
- సైమన్ కమిషన్‌లో సభ్యుల సంఖ్య ఎంత?
- రాజ్యాంగ సభకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనవారు?
- సుప్రీం జడ్జీల సంఖ్యను నిర్ణయించేది ఎవరు?



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 7.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+10+16/12 Pages: 10+10+16/12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 103 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# డ్రాపౌట్లకు బ్రేక్..

**అమ్మకు శ్రమ తప్పింది..**

మేం ఇంట్లో తినే టిఫిన్లనే స్కూల్‌లో రోజుకో రకం పెట్టడం బాగా నచ్చింది. దీంతో అమ్మకు కష్టం తప్పింది. ఆలస్యమవుతుందని సగం తినీ, తినక ఆగమాగంగా స్కూల్‌కు రావడం ఇకపై ఉండదు. ఇప్పటికే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నరు. ఇప్పుడు బ్రేక్‌ఫాస్ట్ కూడా మెనూలో పెట్టడం చాలా బాగున్నది.

**- స్వాతి (విద్యార్థిని), సీతారాంబాగ్ పాఠశాల, హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఉపాహార పథకం ప్రారంభం

23 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు ప్రయోజనం

# చదువులిక ఫాస్ట్

*'అల్పాహారం'.. పేదపిల్లలకు వరం*



రంగారెడ్డి జిల్లా రావిర్యాల జడ్పీ పాఠశాలలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ప్రారంభించి, చిన్నారులకు టిఫిన్ తినిపిస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీశ్‌రావు

## సీఎం బ్రేక్‌ఫాస్ట్.. విద్యారంగంలో విప్లవాత్మక పథకం

ఖాళీ కడుపుతో చదువుకునే అవస్థ ఇకలేదు.. పేదవిద్యార్థి పౌష్టికాహారానికి లోటులేదు. ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకం రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైంది. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జడ్పీ పాఠశాలలో ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి సబిత, ఆర్థికశాఖ మంత్రి హరీశ్ లాంఛనంగా ప్రారంభించారు. కేటీఆర్ సహా మంత్రులు, ముఖ్య ప్రజాప్రతినిధులు వివిధ పాఠశాలల్లో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. రాష్ట్రంలోని 27,147 ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్‌ను అందించనుండగా, దేశంలో తొలిసారిగా హైస్కూల్ విద్యార్థులకూ దీన్ని అమలు చేయనున్నారు.


- పౌష్టికాహారం అందించి డ్రాపౌట్ రేట్ తగ్గించడమే లక్ష్యం
- బంజారాహిల్స్ ఇండ్లలోని పిల్లలు తినే ఐటమ్స్‌తో మెనూ
- హైస్కూల్ విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- పథకం ప్రారంభోత్సవంలో మంత్రులు సబిత, హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం పేదపిల్లలకు వరమని, ఇది విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే పథకమని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. చిన్నారులకు ప్రేమగా ఇడ్లీలు తినిపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని ఇండ్లల్లో పిల్లలు ఏం తింటారో అదే మెనూను 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'లో చేర్చి సర్కారు బడుల్లోని చిన్నారులకు అందజేస్తున్నామని చెప్పారు. 1-10వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్‌ను సమకూర్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఈ పథకాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తీసుకొచ్చిన సీఎం కేసీఆర్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఇది విద్యార్థుల కడుపునింపే కార్యక్రమం మాత్రమేకాదని, డ్రాపౌట్‌రేటును తగ్గించి, విద్యావ్యవస్థలో › 2వ పేజీలో

# టీచర్ల బదిలీలపై స్టే

## రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

### రంగారెడ్డి జిల్లా టీచర్ల పిటిషన్‌పై నిర్ణయం..19న మళ్లీ విచారణ



హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు మళ్లీ ఆటంకం ఏర్పడింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీలను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా టీచర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానంపై బదిలీలపై ఈ నెల 19 వరకు స్టే విధించింది. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితా సిద్ధమయ్యే వరకు బదిలీలు ఆపాలని, నిబంధనలకు విరుద్ధంగా కోటాకు మించి రంగారెడ్డి జిల్లాకు అదనంగా టీచర్లను బదిలీ చేశారని, వీలైనంత త్వరగా జాబితా సిద్ధం చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ స్కూల్ అసిస్టెంట్లు ఎస్ గోపీకృష్ణ, మరో నలుగురు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము రంగారెడ్డి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలుగా పనిచేస్తున్నామని, రాష్ట్రపతి ఉత్తర్వులు, 2018లోని నిబంధనల ప్రకారం › 5వ పేజీలో

**57 కోర్టుల ఏర్పాటుకు**

## గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): అదనపు జిల్లా జడ్జి అండ్ సెషన్స్ జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైకోర్టు విజ్ఞప్తి మేరకు రాష్ట్రవ్యాప్తంగా 57 కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్టు న్యాయ శాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు వెలువరించారు. మూడు క్యాటగిరీల్లో కోర్టుల ఏర్పాటుకు సంబంధించి హైకోర్టు తదుపరి చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



# పొంచి ఉన్న ధరల ముప్పు

- సుస్థిర వృద్ధిరేటుకు ద్రవ్యోల్బణం అడ్డంకి
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ హెచ్చరిక
- 6.5% వద్దే రెపోరేటు.. వడ్డీరేట్లు యథాతథం
- ముగిసిన ఆర్బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష

ముంబై, అక్టోబర్ 6: దేశ స్థూల ఆర్థిక వ్యవస్థకు, సుస్థిర వృద్ధిరేటుకు అధిక ద్రవ్యోల్బణంతో పెనుముప్పేనని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వ్యాఖ్యానించింది. పెరుగుతూపోతున్న ధరలు.. అన్ని రంగాలను ప్రభావితం చేస్తాయన్నది. మూడు రోజులపాటు కొనసాగిన ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ద్రవ్యోల్బణం అంచనాను యథాతథంగానే ఉంచిన ఆర్బీఐ.. అధిక ద్రవ్యోల్బణం వల్ల కలిగే నష్టాలను మాత్రం స్పష్టం చేసింది. ఈసారి ద్రవ్యోల్బణం 5.4 శాతంగా › 7వ పేజీలో



› 5

## 40 కాదు.. 50 శాతమే

ఎంబీబీఎస్ కోర్సు ఉత్తీర్ణత

మార్కులపై వెనక్కి తగ్గిన ఎన్‌ఎంసీ






# 'కృష్ణా ట్రిబ్యునల్'పై గెజిట్

- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు టీవోఆర్
- విభజన చట్టంలో సెక్షన్ 89కు కొనసాగింపు
- గతంలో చేసిన కేటాయింపులపై విచారణ
- ఏపీ, తెలంగాణలకు పునఃకేటాయింపులు
- గోదావరి డైవర్షన్ ద్వారా జలాలు కూడా..
- నివేదిక సమర్పణకు మూడేండ్ల కాలపరిమితి



హైదరాబాద్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారాలు కట్టబెడుతూ కేంద్రప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు జారీచేసిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)ను శుక్రవారం రాత్రి గెజిట్‌లో ప్రచురించారు. గోదావరి జలాల మళ్లింపు ద్వారా కృష్ణాలోకి వచ్చే జలాలపై కూడా విచారణ జరపాలని సూచించింది. మూడేండ్లలో విచారణ పూర్తిచేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

**గెజిట్‌లోని ముఖ్యాంశాలు..**

- ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన ప్రాజెక్టులవారీగా కేటాయించాల్సి ఉన్నది. నీటిలభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టులవారీగా వినియోగించుకోవడానికి ఆపరేషన్ ప్రొటోకాల్‌ను రూపొందించాల్సి ఉన్నది. ఆ మేరకు విచారణ చేపట్టాలని ఇప్పటికే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ -2కు కేంద్రం టీవోఆర్ జారీ చేసింది.
- ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 కింద చేపట్టిన విచారణ యథాతథంగా కొనసాగుతుంది. దానితోపాటు ట్రిబ్యునల్-1 ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలతో, ఇతర కేటాయింపులు ఏమైనా ఉంటే వాటిపై › 5వ పేజీలో